@netifocusnews @focustv
www.netifocusnews.com
TS-18-0006625
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | శనివారం, 04 నవంబర్ 2023 | పేజీలు: 04



## ఎన్నికలు రాగానే ఆగంకావొద్దు

- ఆలోచించి మంచి అభ్యర్థికి ఓటేయాలి
- తెలంగాణ కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్
- రైతుబంధు దుబారా అన్న వాళ్లను దూరం పెట్టండి
- ధరణి రద్దయితే మళ్లీ పైరవీకారులు వస్తారు
- గడ్డెన్నవాగుతో 12వేల ఎకరాలకు నీరిస్తున్నాం
- భైంసాలో మతచిచ్చుకు బీజేపీ కుట్ర
- ముథోల్ సభలో సీఎం కేసీఆర్..

నేటి ఫోకస్ న్యూస్, నిర్మల్-నవంబర్3:

ఎన్నికలు రాగానే ఆగం కావొద్దని, ఎవరో చెప్పిన అబద్ధాలు నమ్మి ఓటెయ్యొద్దని సీఎం కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్మల్ జిల్లా భైంసాలో ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడారు. ఆ నియోజకవర్గంలో ఎవరు పోటీ చేస్తున్నారు, ఆ అభ్యర్థి వెనుక ఉన్న పార్టీ, దాని చరిత్ర, ఆ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలు, నేతల దృక్పథం చూసి వివేకంతో ఓటు వెయ్యాలన్నారు. దేశంలో 24 గంటల విద్యుత్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని పునరుద్ఘాటించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లవుతున్నా, ప్రజల్లో ప్రజాస్వామ్య పరిణతి రాలేదని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీలపై మిగతా 2లో..

### 24గంటల కరెంటు ఘనత తెలంగాణదే

- వ్యవసాయాన్ని పండగ చేసి చూపాం
- రైతులకు రుణబాధ లేకుండా రైతుబంధు అమలు
- రైతులకు గుదిబండగా ఉన్న అన్నిరకాల శిస్తులు రద్దు చేశాం..
- ఎన్నికలయ్యాక రుణమాఫీని పూర్తిగా అమలు చేస్తాం..
- బీడీ కార్మికుల వ్యథ చూసే పెన్షన్లు ఇస్తున్నాం..
- కోరుట్ల సభలో సీఎం కేసీఆర్..

➤ వివరాలు 02లో..



## తెలంగాణకు ప్రధాని మోడీ

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్ 3:

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 7, 11 తేదీల్లో ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణకు రానున్నారు. 7న బీజేపీ ఓబీసీ మోర్చా మిగతా 2లో..




## నోటిఫికేషన్ విడుదల

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్3:

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. దీంతో నామినేషన్ల ప్రక్రియ షురూ అయింది. ఈ నెల 10 వరకు నామ పత్రాలను స్వీకరిస్తారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఆదివారం మినహా మిగిలిన మిగతా 2లో..




## రూ.2వేల నోట్లున్న వారికి బంపరాఫర్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్/న్యూఢిల్లీ-నవంబర్ 3:

రూ.2వేల నోట్ల మార్పిడిలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీ ఐ) ప్రజలకు మరో ఆఫర్‌ను ప్రకటించింది. ఈ నోట్లున్న వారు వాటిని ఇన్సూర్డ్ పోస్టులో సూచించిన ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాలకు పంపితే అక్కడ మార్చి అంతే విలువైన ఇతర కరెన్సీ నోట్లను వారివారి ఖాతాల్లో తామే జమ చేస్తామని కేంద్ర బ్యాంక్ మిగతా 2లో..

### మందు, డబ్బు లేకుండా

## ఎన్నికలకు వెళ్దాం

- పార్టీలకు రేవంత్‌రెడ్డి పిలుపు
- మేడిగడ్డ కుంగాయని అధికారురులే ఒప్పుకున్నారు
- సంక్షేమాన్ని తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ..
- టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి

2



### నామినేషన్లు

## షురూ..

- రైతుబంధుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి విజ్ఞప్తి రాలేదు
- ఇప్పటి వరకు 137 కేసులు నమోదు
- సీఈవో వికాస్‌రాజ్ వెల్లడి
- ప్రజలను ప్రలోభాలకు గురిచేయకుండా ప్రచారం చేయాలని వినతి




నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్3:

రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్? జారీతో నామినేషన్ల దాఖలు ప్రారంభమైందని తెలంగాణ సీఈవో వికాస్?రాజ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎన్నికల దృష్ట్యా ఎలాంటి నియమాలు పాటించాలో వివరించారు. రాజకీయ పార్టీలు ప్రజలను ప్రలోభాలకు గురిచేయకుండా ఎన్నికల ప్రచారాన్ని చేయాలని సూచించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటి వరకు 362 కేసులు, 256 ఎఫ్ఐఆర్?లు నమోదు అయినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్?రాజ్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి ఇప్పటి వరకు 137 కేసులు నమోదైనట్లు తెలిపిన మిగతా 2లో..




### మధు యాష్కీగౌడ్‌ని భారీ మెజార్టీతో

## గెలిపిద్దాం

- మల్ రెడ్డి రామిరెడ్డి
- కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటా..
- ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మధు యాష్కీగౌడ్

ఎల్బీనగర్/ఫోకస్ న్యూస్-నవంబర్ 4:

ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చైతన్యపురి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మల్ రెడీ రామిరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ మధు యాష్కీ గౌడ్ ఉమ్మడిగా పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్రెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ.. సీటు కేటాయింపులపై అసంతృప్తిని తెలియజేసిన మాట వాస్తవమే కానీ అధిష్టానం ఈ సీటుని ఎందుకు బీసీలకు కేటాయించాల్సి వచ్చిందో వివరించి, భవిష్యత్తులో సముచిత స్థానం తప్పకుండా ఉంటుందని ఇచ్చిన హామీ తనను సంతృప్తి పరిచిందని తెలిపారు. మిగతా 2లో..



### కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

## తెలంగాణ ద్రోహి..

- గట్టిగా రంగంలోకి దిగితే జగ్గారెడ్డి పారిపోతాడు
- మంత్రి హరీశ్‌రావు

నేటి ఫోకస్ న్యూస్, సంగారెడ్డి-నవంబర్3:



కాంగ్రెస్, బీజేపీలపై మంత్రి హరీష్‌రావు విమర్శల వర్షం కురిపించారు. సంగారెడ్డిలో పార్టీ శ్రేణులతో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. వచ్చే ఎన్నికల్లో మిగతా 2లో..

## ఇచ్చిన మాటకే గజ్వేల్ నుంచి పోటీ

- ఈటల రాజేందర్

నేటి ఫోకస్ న్యూస్, సిద్దిపేట-నవంబర్3:

గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని తిగుల్ నర్సాపూర్ గ్రామంలో శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ.. దమ్ముంటే మిగతా 2లో..





నేటి ఫోకస్ న్యూస్

శనివారం, 04 నవంబర్, 2023

# తెలంగాణకు ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి..)

ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో 'బీసీల ఆత్మగౌరవ సదస్సు' జరగనుంది. 11న సికింద్రాబా ద్ పరేడ్ గ్రౌండ్‌లో మాదిగ ఉప కులాల 'విశ్వరూప మహాసభ' జరగనుంది. ఈ రెండు సభలకు చీఫ్ గెస్టుగా మోదీ రానున్నారు. రోజుల వ్యవధిలో ప్రధాని 2 సార్లు హైదరాబాద్ కు రానుండడంతో ఆయన సభ ఏర్పాట్లపై రాష్ట్ర నాయకత్వం దృష్టి పెట్టింది. దాదాపు నెల రోజుల తర్వాత ప్రధాని మళ్లీ ఎన్నికల ప్రచార సభలో పాల్గొనేందుకు రాష్టా నికి వస్తున్నారు. మోదీ తెలంగాణ టూర్ షెడ్యూల్ ను ఖరారు చేసే పనిలో బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఉన్నారు.

# నోటిఫికేషన్ విడుదల

(మొదటి పేజీ తరువాయి..)

రోజుల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. నామినేషన్లను ఆన్‌లైన్‌లో పూర్తిచేసి ఆ దరఖాస్తును రిటర్నింగ్ అధికారికి భౌతికంగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ నెల 13న నామినేషన్లను పరిశీలిస్తారు. 15 వరకు ఉపసంహరణకు గడువు విధించారు. అదేరోజు సాయంత్రం అభ్యర్థుల తుదిజాబితాను ప్రకటిస్తారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు ఈ నెల 30న పోలింగ్ జరుగనుండగా.. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు జరుగనుంది. పోలింగ్ ప్రక్రియ మొత్తం ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం)ల ద్వారా నిర్వహించనున్నారు. కాగా, నామినేషన్ల సమయంలో అభ్యర్థులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలని ఈసీ స్పష్టం చేసింది. ఒక్కో అభ్యర్థి ఒక్కో నియోజకవర్గం నుంచి గరిష్టంగా నాలుగుసెట్ల నామినేషన్లు వేయవచ్చు. ఒక అభ్యర్థి రెండుకు మించి నియోజకవర్గాల్లో పోటీ చేయకూడదు.




## రూ.2వేల నోట్లున్న వారికి

# బంపరాఫర్

(మొదటి పేజీ తరువాయి..)

స్పష్టం చేసింది. అలాగే ట్రిపుల్ లాక్ రిసిటాకిల్ (టీఎల్ఆర్) ఫామ్ సౌకర్యాన్నీ కల్పించింది. ఇన్సూర్డ్ పోస్ట్, టీఎల్ఆర్ ఫామ్‌తో అత్యంత భద్రంగా రూ.2వేల నోట్లను ప్రజలు మార్చుకోవచ్చని ఆర్బీఐ రిజినల్ డైరెక్టర్ రోహిత్ పీ దాస్ తెలి పారు. ఆర్బీఐ రీజినల్ ఆఫీసులకు దూరంగా ఉన్నవారి సహాయార్థమే ఈ అవకాశం కల్పించినట్టు చెప్పారు. దీనివల్ల ప్రయాణ సమయం, ఖర్చులు కలిసొస్తాయన్నది. అంతేగాక క్యూలైన్లలో నిలబడే బాధా తప్పుతుందని అన్నారు. ఈ ఏడాది మే 19న రూ.2వేల నోట్లను చలామణి నుంచి ఉపసంహ రిస్తున్నట్టు ఆర్బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే వీటిని బ్యాంకుల్లో, ఆర్బీఐ కార్యాలయాల్లో మార్చుకునేందుకూ అవకాశం కల్పించింది. తొలుత సెప్టెంబర్ 30దాకా గడువు ఇవ్వగా, ఆ తర్వాత దాన్ని అక్టోబర్ 7 వరకు పొడిగించింది. అక్టోబర్ 8 నుంచి హైదరాబాద్‌సహా ఆర్బీఐకి చెం దిన 19 ఆఫీసుల్లో మాత్రమే ఈ అవకాశాన్ని ఇచ్చింది. ఈ క్రమంలో ఇప్పుడు ఈ పోస్టల్ సౌకర్యా న్ని తెచ్చింది. ఈసారైతే గడువులేమీ లేవు. 2016 నవంబర్‌లో పాత రూ.500, రూ.1,000 నోట్లను మోడీ సర్కారు రద్దు చేసిన నేపథ్యంలో తొలిసారిగా ఈ రూ.2,000 నోట్లను ఆర్బీఐ పరిచయం చేసిన సంగతి తెలిసిందే.

# ఇచ్చిన మాటకే గజ్వేల్ నుంచి పోటీ

(మొదటి పేజీ తరువాయి..)

రాజీనామా చేసి గెలిచి చూపించాలని కేసీఆర్ అంటే.. రాజీనామా చేసి గెలిచి చూపించానన్నారు. హుజురాబాద్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధర్మ యుద్ధం చేస్తే ఆ యుద్ధంలో ధర్మం గెలిచిందని.. తాను కూడా గెలిచానన్నారు. ఆనాడు గజ్వేల్‌లో మీ మీద పోటీ చేస్తానని చెప్పిన విధంగానే ఈరోజు మీపై పోటీకి దిగానన్నారు. కేసీఆర్ వేల కోట్లు ఖర్చుపెట్టినా కూడా మీకు స్వచ్ఛందంగా ఓట్లు వేసి గెలిపించుకుంటామని గజ్వేల్ ప్రజలు ఆశీర్వదిస్తున్నారని ఈటల పేర్కొన్నారు.

## కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

# తెలంగాణ ద్రోహి

(మొదటి పేజీ తరువాయి..)

బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మంత్రి ఇంకా ఏమన్నారంటే.. 'ఖర్గే సంగారెడ్డికి వస్తే ఆయన బహిరంగసభకు ఇప్పుడు మన పార్టీ మీటింగ్‌కు వచ్చిన కార్యకర్తలంత మంది గూడా రాలేరు. అది మన బలం. మనం గట్టిగ కార్యరంగంలోకి దిగితే జగ్గారెడ్డి గాల్లో కొట్టుకుపోతడు. సంగారెడ్డిలో అభివృద్ధి కొనసాగాలంటే గులాబీ జెండా ఎగరాలె. ఇటీవల రాష్ట్రంల కొన్ని సర్వేలు వచ్చినయ్. ఆ సర్వేలు హ్యాట్రిక్ సీఎం కేసీఆరే అని చెప్పినయ్. సంగారెడ్డిలో గులాబీ జెండా ఉంటే అభివృద్ధిలో దూసుకుపోవచ్చు' అని చెప్పారు. 'జగ్గారెడ్డి గత ఎన్నికలప్పుడు మందుతాగి సత్తనని చెప్పి ఓట్లు దండుకున్నడు. గల్లీకి ఒక ఏటీఎం పెడుత, ఇంటికో కార్డు ఇస్త, ఎన్ని పైసలు కావాలంటే అన్ని డ్రా చేసుకోవచ్చు అని చెప్పిండు. మరి ఏటీఎంలు పెట్టిండ్రా..? కార్డులు వచ్చినయా..? ఇండ్లు వస్తయన్నడు, ప్లాట్లు వస్తయన్నడు. వచ్చినయా..? ఒక్క పనన్న జరిగిందా..? ఈ ఐదేళ్లలో జగ్గారెడ్డి కనీసం ఒక్కసారి కూడా పోని ఊర్లు నియోజకవర్గంలో ఎన్నో ఉన్నయ్. కరోనా వచ్చినప్పుడు పోలే, మంచికి పోలే, చెడుకు పోలే. సంగారెడ్డి ప్రజలకు ఇప్పుడు జగ్గారెడ్డి సంగతి అర్థమయ్యింది. బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌రెడ్డిని గత ఎన్నికల్లో ఓడించినా కష్టకాలంలో ప్రజలకు అండగా ఉన్నడు. రెమిడిస్‌వేర్ ఇంజక్షన్‌లు తెప్పించి ప్రజలను కాపాడిండు. ప్రజలకు కరోనా సందర్భంగా ఎన్నో కిట్లు ఇచ్చిండు. గెలిచిన జగ్గారెడ్డి పత్తాలేకుండా పోయినా ఓడిన చింతా ప్రభాకర్ మాత్రం ప్రజల మధ్య ఉన్నడు' అని మంత్రి ప్రశంసించారు. 'మన సీఎం కేసీఆర్ రూ.570 కోట్లతో సంగారెడ్డికి మెడికల్ కాలేజీ ఇచ్చిండు. నర్సింగ్ కాలేజీ ఇచ్చిండు. ఇయ్యాల సంగారెడ్డి పట్టణంలో, సదాశివపేట పట్టణంలో ఎన్ని అభివృద్ధి పనులు జరిగినయో మీకందరికీ తెలుసు. జగ్గారెడ్డి తెలంగాణ ద్రోహి. నాడు సంగారెడ్డిని కర్ణాటకల కలపాలన్నడు. తెలంగాణ రాష్ట్రం వద్దంటే వద్దన్నడు. తెలంగాణ వ్యతిరేకులతోటి చేతులు కలిపిండు. తెలంగాణ ద్రోహులు పవన్ కళ్యాణ్, వైఎస్ శర్మిలతోటి బీజేపీ, కాంగ్రెస్ అంటకాగుతున్నయ్. బీజేపీతోటి పవన్ కళ్యాణ్ చేతులు కలుపుతున్నడు. కాంగ్రెస్‌తోటి శర్మిల చేతులు కలుపుతున్నది. చంద్రబాబు నాయుడు తెలంగాణలో పోటీ చేయకుండా లోపాయికారిగా బీజేపీకి, కాంగ్రెస్‌కు సహకరిస్తున్నడు. ఇప్పుడు తెలంగాణ ద్రోహులంతా కాంగ్రెస్, బీజేపీ ముసుగులో ఒక్కటయ్యిండ్రు.

# ఎన్నికలు రాగానే ఆగం కావద్దు

(మొదటి పేజీ తరువాయి..)

సీఎం కేసీఆర్ విమర్శలు చేశారు. రైతు బంధు దుబారా అని కాంగ్రెస్ నేతలు అంటున్నారని, రైతులకు 24 గంటల కరెంట్ అవసరం లేదని అన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి ఎత్తేస్తామని చెబుతున్నారని, అదే జరిగితే మళ్లీ పైరవీలు మొదలవుతాయని, అన్నదాతలు అధికారుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడుతుందని చెప్పారు. రైతు బంధు, రైతు బీమా ఎలా వస్తాయి? అని ప్రశ్నించారు. 'రాష్ట్రంలో 24 గంటల కరెంట్, ఇంటింటికీ నీళ్లు ఉచితంగా ఇస్తున్నాం. వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇస్తూ పెట్టుబడి సాయం చేస్తున్నాం. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత చాలా కష్టపడి అన్ని సమస్యలు పరిష్కరించుకున్నాం.' అని కేసీఆర్ తెలిపారు. రాష్టాన్ని 50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రజలకు ఏం మేలు చేసిందని నిలదీశారు. ప్రధాని మోదీ రాష్టానికి ఒక్క వైద్య కళాశాల కూడా ఇవ్వలేదని కేసీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పాటు చేసుకుంటే కనీసం ఒక్క నవోదయ విద్యాలయం కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఏమీ ఇవ్వకుండానే ఇవాళ బీజేపీ నేతలు ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రధానికి ప్రైవేటైజేషన్ పిచ్చి పట్టుకుందని మండిపడ్డారు. 'రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, కరెంట్ ఇలా అన్నీ ప్రైవేటుపరం చేస్తున్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టమన్నారు. రైతులకు నష్టం కలుగుతుందని నేను పెట్టలేదు. కోపంతో మనకు ఇచ్చే నిధుల్లో కోత విధించారు.' అని కేసీఆర్ వెల్లడించారు. తెలంగాణ కోసమే బీఆర్ఎస్ పుట్టిందని, ప్రజల సంక్షేమం కోసం అనేక హామీలు అమలు చేసినట్లు సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

ముథోల్ నియోజకవర్గంలో మరో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టుల పనులు కొనసాగుతు న్నాయని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. ఇప్పటికే గడ్డెన్నవాగు ప్రాజెక్టు కింద 12 వేల ఎకరాలకు

సాగునీరు పారుతుందని కేసీఆర్ పేర్కొన్నారు. ముథోల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ముథోల్ నియోజకవర్గంలో గడ్డెన్నవాగు ప్రాజెక్టు ఉందని కేసీఆర్ గుర్తు చేశారు. విఠల్ రెడ్డి తండ్రి గడ్డెన్న చాలా సేవ చేశారు. ఎమ్మెల్యేగా పని చేశారు. గడ్డెన్న వాగు కింద 14 వేల ఎకరాలు పారాలి. కానీ 4 వేల ఎకరాలకు కూడా నీళ్లు వచ్చేవి కావు. డబ్బులు మంజూరు చేయించి పనులు చేయించాం. ఇప్పుడు 12 వేల ఎకరాలకు నీళ్లు వస్తున్నాయి. మిగతా పనులు పూర్తయితే మిగిలిన రెండు, మూడు వేల ఎకరాలకు నీళ్లు వస్తాయి అని కేసీఆర్ తెలిపారు. అదే విధంగా ఎస్సారెస్పీ నుంచి లిఫ్ట్ పెట్టుకున్నాం.. కాంట్రాక్టర్ వల్ల ఆ పనులు ఆలస్యమయ్యాయని కేసీఆర్ తెలిపారు. మొన్ననే ఆ పనులు పునఃప్రారంభమయ్యాయి. ముథోల్, తానూరు, లోకేశ్వరం మడలాల్లో 50 వేల ఎకరాలకు నీళ్లు వస్తాయి. చెరువులన్నీ బాగు చేసుకున్నాం. వాగుల మీద చెక్ డ్యాంలు కట్టుకున్నాం. ఈ పని కాంగ్రెస్ ఎందుకు చేయలేదు. వారి హయాంలో చెరువులు బాగు చేయలేదు. ఇవాళ రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎరువు బస్తాలు దొరికేది కాదు. చెప్పులు లైన్లో పెట్టి ఎరువులు, విత్తనాలు తీసుకునేది. ఇవాళ ఎరువులు, విత్తనాలు దొరుకుతున్నాయి. ఈ ప్రాంతంలో పత్తి తప్ప వేరే పండించేది కాదు. వరి, సోయా, ఇతర పంటలు పండిస్తున్నారు. రైతులు లాభాలు గడిస్తున్నారు. రైతుబంధుతో అప్పులు తీరుతున్నాయి.

చాలా కష్టపడి సమస్యలు తీర్చుకున్నాం. మంచినీళ్ల బాధలు లేవు. ప్రతి ఇంట్లో నల్లా పెట్టి భగీరథ నీళ్లు అందిస్తున్నాం. కరెంట్ బాధ లేదు. యాదాద్రి పవర్ ప్లాంట్ అందుబాటులోకి వస్తే కరెంట్ కొరత రానే రాదని కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్టానికి ఒక్క మెడికల్ కాలేజీ, ఒక్క నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఓటు ఎందుకు వేయాలని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. గ్రామాల్లోకి వచ్చే బీజేపీ అభ్యర్థులను ఈ అంశాలపై నిలదీయాలని కేసీఆర్ ప్రజలకు సూచించారు. ముథోల్‌లో ఇవాళ బీజేపీ పార్టీ అభ్యర్థిని మీరు క్వశ్చన్ అడగాలి అని కేసీఆర్ సూచించారు. మోదీకి ప్రయివేటైజేషన్ పిచ్చి పట్టుకుంది. విమానాలు, ఓడరేవులు, రైల్వేలు, లోకమంతా ప్రయివేటు. చివరకు కరెంట్ కూడా ప్రయివేటు. బోర్ మోటార్ల కాడా మీటర్లు పెట్టాలని ఆర్డర్ చేశారు. నేను చెప్పిన పాణం పోయినా తల తెగిపడ్డా పెట్టను అని చెప్పను. ఏడాదికి వచ్చే రూ. 5 వేల కోట్లు కట్ చేస్తానని చెప్పాడు. అలా ఐదేండ్లకు కలిసి రూ. 25 వేల కోట్లు నష్టం చేసిండు. మనకు రావాల్సింది రాకుండా.. మీటర్లు పెట్టలేదు అని బంద్ పెట్టిండు. రైతాంగం నిలబడాలి. రైతులు ఆగమైపోయారు. రైతులు కచ్చితంగా బాగుపడాలి. వ్యవసాయం బాగుండాలనే సిద్ధాంతో ఎంత ఒత్తిడి చేసినా మీటర్లు పెట్టలేదు. భవిష్యత్‌లో కూడా మీటర్లు పెట్టం. మీటర్లు పెట్టేటోళ్లకు ఓట్లు వేయమని చెప్పాలి. రూ. 25 వేల కోట్లు కట్ చేసిన పార్టీ ఇవాళ ఏముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నావని ప్రశ్నించాలి. దేశంలో 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేశారు. కానీ తెలంగాణకు ఒక్కటి ఇవ్వలేదు. 50 ఉత్తరాలు రాశాను. ఎందుకు ఇవ్వలే. ఇదేం వివక్ష. భైంసా ఎలా అభివృద్ధి చెందిందో మీరు చూస్తున్నారు అని కేసీఆర్ తెలిపారు. కులం, మతం లేదు. తెలంగాణ ప్రజలందరూ మన బిడ్డలే. దళిత సమాజం ఎప్పట్నుంచో వెనుకబడి ఉన్నారు. అణిచివతేకు గురయ్యారు. వారు సాటి మనషులు కారా..? దళితుల కోసం కాంగ్రెస్ పార్టీ ఆలోచించి ఉంటే ఇవాళ ఈ పరిస్థితి ఎందుకు ఉండేది. ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. ఈ దళిత బంధు స్కీం తెచ్చింది కేసీఆర్. తప్పకుండా ప్రతి దళిత కుటుంబానికి సాయం అందిస్తాం. దళితులు కూడా ఆలోచించి ఓటేయాలి అని కేసీఆర్ సూచించారు. భైంసా, ముథోల్, నిర్మల్, ఆదిలాబాద్, హైదరాబాద్‌లో ముస్లింలు హిందువులు ఉన్నారని కేసీఆర్ గుర్తు చేశారు. వందల ఏండ్ల నుంచి కలిసి బతుకుతున్నాం. తాకులాటలు పెట్టి మతపిచ్చి లేపి భైంసా అంటేనే యుద్ధమన్నట్టు

చిత్రీకరించి, తన్నుకు చస్తారని అబద్ధాలు చెప్పి ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేండ్లలో కర్ఫ్యూ లేదు. లాఠీ ఛార్జి లేదు. ౧÷రిరగ్ లేదు. ప్రశాంతంగా ఉన్నది తెలంగాణ. ఇలానే ప్రశాంతంగా ఉండాల్నా.. మతపిచ్చి మంటలతోటి నెత్తురు పారాలా..? మీరు ఆలోచించాలి. ఎవరి బతుకు వారు బతుకకా.. ద్వేషం పెట్టుకుని ఏం సాధిస్తాం. ఏమొస్తది. కలిసిమెలిసి బతకడంలోనే శాంతియుతమైన సహజీవనం ఉంటది. అందరం గొప్పగా బతుకగలుగుతాం. మన రాష్ట్రంలో ఉన్న అన్ని మతాలు, కులాల వారు కలిసి ముందుకు పోవాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

# 24 గంటల కరెంటు ఘనత తెలంగాణదే..

**నేటి ఫోకస్ న్యూస్, జగిత్యాల-నవంబర్3:**

రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో శరవేగంగా దూసుకుపోతున్నారు. రోజుకు రెండు, మూడు సభలతో బీఆర్ఎస్ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల తీరును, విమర్శలను ఎక్కడికక్కడ ఎండగడుతూ ఏకిపారేసారు. తాజాగా శుక్రవారం సాయంత్రం సీఎం కేసీఆర్ కోరుట్ల ప్రజాఆశీర్వాద సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన.. 'దేశంలో పరిశ్రమలు, వ్యవసాయం సహా అన్ని రంగాలకు 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. ఇప్పుడు రైతులను కరెంటు బిల్లుల గురించి ఒత్తిడి చేసే అధికారులు లేరు. రైతుల నుంచి పన్నులు వసూలు చేసే వ్యవస్థ లేదు. మరి దీనికంతటికి కారణం ఎవరని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కారణం. బీఆర్ఎస్ ప్రభుత్వం కారణం అని చెప్పారు. 'వ్యవసాయాన్ని స్థిరీకరణ చేయాలె, పల్లెలు బాగుండాలె, పల్లెల్లోకి సంపద రావాలె, రైతు మంచిగుంటే గ్రామాలు బాగుంటయని ఆలోచించి మేం ఒక పాలసీని పెట్టుకున్నం. అందుకే రైతులకు గుదిబండగా మారిన అన్ని రకాల శిస్తులను రద్దు చేసినట్లు వెల్లడించారు.. గత ప్రభుత్వాలు నీటి తీరువా వసూలు చేసేవి. కరెంటుపైన పన్నులు వేసేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నీళ్లకు ట్యాక్సులు లేవు. కరెంటుకు ట్యాక్సులు లేవు. పైగా రైతుబంధు ఇస్తున్నం. రైతు బీమా ఇస్తున్నం. ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తున్నది. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లో రైతుబంధు పడుతున్నది. దాంతో రైతుల అప్పులు తీరుతున్నయ్. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునే అవసరం తప్పిందిని సీఎం కెసిఆర్ తెలిపారు. రాష్ట్రంలో రెండుసార్లు రైతు రుణాలు మాఫీ చేసినం. ఈసారి కూడా లక్ష రూపాయల వరకు రైతు రుణాలు మాఫీ అయినయ్. లక్షకు పైన ఉన్న రుణాలు కూడా మాఫీ చేసేలోగా ఎలక్షన్ కోడ్ వచ్చి మాఫీ ఆగిపోయింది. ఎన్నికల తర్వాత లక్షకు పైన ఉన్న రుణాలను కూడా మాఫీ చేస్తం. అదేవిధంగా రైతుల భూముల్లో అక్రమాలకు తావు లేకుండా ధరణిని తెచ్చినం. ధరణి వల్లనే రైతుబంధు వస్తున్నది. రైతు బీమా వస్తున్నది. ధరణి తీసేస్తే రైతుబంధు ఇవ్వడం సాధ్యం కాదు. రైతు బీమా ఇవ్వడం కుదరదు. రాహుల్‌గాంధీ సహా కాంగ్రెసోళ్లు ధరణిని బంగాళాఖాతంలో వేస్తం అంటున్నరు. ధరణిని కాదు, కాంగ్రెస్ పార్టీని బంగాళాఖాతంలో వేయాలని సీఎం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రాగానే తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం ఇస్తం. కాంగ్రెస్, బీజేపీలను నమ్మవద్దు. నమ్మి మోసపోవద్దు. సంజయ్ మంచి వైద్యుడు. ఆయన తలుచుకుంటే వృత్తి ద్వారా కోట్లు సంపాదించుకోవచ్చు. కానీ నేను నా గడ్డకు సేవ చేసుకుంటా అనే సంకల్పంతో పోటీకి సిద్ధమైండు. నేను నిరాహార దీక్ష చేసిన సమయంలో డాక్టర్ సంజయ్ నన్ను దగ్గరుండి చూసుకున్నడు. నా ప్రాణాలు కాపాడిండు. డాక్టర్ సంజయ్ నాకు బిడ్డ లాంటి వాడు. రాష్ట్రంగానీ, దేశంగానీ బాగుపడ్డదా..? వెనుపడ్డదా..? అని తెలుసుకునేందు రెండే గీటురాళ్లు. అందులో ఒకటి ఆ రాష్ట్రం లేదా దేశం తలసరి ఆదాయం. 2014లో తెలంగాణ 18వ స్థానంలో ఉండె. ఇప్పుడు అద్భుతమైన పంటలతో ఆర్థికంగా ఎదిగి రూ.3.18 లక్షల తలసరి ఆదాయంతో దేశంలో నెంబర్ వన్‌గా ఉన్నది. కరెంటు సప్లయ్‌లో కూడా తెలంగాణ నెంబర్ వన్‌గా ఉన్నది. కాబట్టి మీ అందరి సహకారంతో తెలంగాణ ఇదేవిధంగా ఇంకా ముందుకు పోవాలి. డాక్టర్ సంజయ్ స్థానిక బిడ్డ. ఆయనను మీరంతా ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని సీఎం కేసీఆర్ కోరారు. బీడీ కార్మికులు కష్టజీవులు.. వారి బాధలను కండ్లారా చూశాను అని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమోషనల్ అయ్యారు. ఎవరూ దరఖాస్తు పెట్టకముందే బీడీ కార్మికులకు పెన్షన్‌లు మంజూరు చేశాను. కొత్తగా నమోదైన బీడీ కార్మికులకు తప్పకుండా పెన్షన్ మంజూరు చేస్తాను.. ఇది నా వాగ్దానం, రంది పడాల్సిన అవసరం లేదని కేసీఆర్ పేర్కొన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు ఎన్నో ఏండ్ల నుంచి మీ సేవలో ఉన్నారని కేసీఆర్ గుర్తు చేశారు. పార్టీల యొక్క నడవడిక, వైఖరి గురించి ఆలోచించాలి. గతంలో అవకాశం ఇస్తే ఏం చేశారో ఆలోచించాలి. ఉద్యమం ప్రారంభించినప్పుడు మీరు చాలా మంది ఉన్నారు. మెట్‌పల్లి, కోరుట్లకు వచ్చాను. మీరంతా కలిసి ఉద్యమాన్ని ముందుకు నడిపారు. బీఆర్ఎస్ పదేండ్ల ప్రభుత్వంలో, 50 ఏండ్ల కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏం జరిగిందో మీ సొంత అనుభవంలో ఉంది. అవన్నీ బేరీజు వేసుకోవాలి. ఆలోచించి ఓటేయాలని కేసీఆర్ సూచించారు. చేనేత కార్మికులు సిరిసిల్ల, భూదాన్ పోచంపల్లి, దుబ్బాకలో ఆరేడుగురు చనిపోవడం.. మేం పోయి ఆ శవాలను పట్టుకొని ఏడ్వడం జరిగాయని కేసీఆర్ గుర్తు చేశారు. పోచంపల్లిలో ఏడుగురు నేతన్నలు చనిపోతే నేను పోయి ఆ శవాలను పట్టుకొని అప్పుడున్న సీఎంకు రెండు చేతల దండం పెట్టి బతిమాలిడాను. ఒక యాభై వేలో, లక్ష రూపాయాలో ఇవ్వమని అడిగితే ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు అని కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని తెలంగాణ కష్టాలు ఏమున్నాయి అని మేధావులతో నాలుగు మాసాలు ఆలోచించినట్లు కేసీఆర్ తెలిపారు. మన కర్తవ్యం ఏందని కష్టపడి ఆలోచించి ఓ దారి పెట్టుకుని ముందుకు పోతున్నాం. మొదటగా పేదల సంక్షేమం గురించి ఆలోచించాం. అంతకు ముందు తమాషా కోసం పెన్షన్లు ఇచ్చేవారు. 70, 40, 200 పెన్షన్ చూశాం. కానీ వేల రూపాయాలకు తీసుకుపోయింది ఒక కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే. నేను కొంతకాలం కేంద్రంలో కార్మిక శాఖ మంత్రిగా పని చేశాను. బీడీ కార్మికులు 19 రాష్టాల్లో ఉన్నారు. బెంగాల్, మహారాష్ట్ర చాలా రాష్టాల్లో ఉంటారు. కానీ పెన్షన్ ఇవ్వరు అని కేసీఆర్ గుర్తు చేశారు. నేను హైస్కూల్ చదువుకున్నప్పుడు దుబ్బాకలో బీడీలు చేసే వారి ఇండ్లో ఉన్నాను అని సీఎం తెలిపారు. అక్కడ నాలోకి రెండు అనుభవాలు వచ్చాయి. వారు చేనేత కార్మికులు కూడా. మగాయన చీరలు నేసేది.. నాకు అన్నం పెట్టే అమ్మ బీడీలు చేసేది. వారు తినే తిండి, అవస్థలు చూశాను. వాళ్ల బాధలు కండ్లారా చూశాను. వాళ్లకు వచ్చే రోగాలు ఏవో కూడా తెలుసు. బీడీ కార్మికులు కష్టజీవులు అని తెలుసు కాబట్టే.. నాకు ఎవరూ దరఖాస్తు పెట్టకముందే.. నా అంతకు నేను ఆలోచించి బీడీ కార్మికులకు పెన్షన్లు ఇస్తున్నాం. ఓట్ల కోసం, మోసం చేసేందుకు పెన్షన్లు ఇవ్వడం లేదు. ఎన్నికల ప్రణాళికలో చెప్పినవి పది అయితే చెప్పకుండా చేసింది 100 కార్యక్రమాలు. బీడీ కార్మికుల పెన్షన్ రూ. 2 వేల నుంచి రూ. 5 వేలకు పోతది. గవర్నమెంట్ రాగానే మార్చిలో రూ. 3 వేలు అయితది. ఆ తర్వాత ఏడాదికి రూ. 500 పెరుగుతూ రూ. 5 వేలకు పోతది.

## మందు, డబ్బు లేకుండా

# ఎన్నికలకు వెళ్దాం

- పార్టీలకు రేవంత్‌రెడ్డి పిలుపు
- మేడిగడ్డ కుంగాయని అధికారురులే ఒప్పుకున్నారు
- సంక్షేమాన్ని తీసుకొచ్చిందే కాంగ్రెస్: రేవంత్‌రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-నవంబర్3:**

తెలంగాణ జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో చుక్క మందు, డబ్బు లేకుండా వెళదామని అధికార బీఆర్ఎస్ పార్టీతో సహా ఇతర పార్టీలను టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కోరారు. విధివిధానాలపై ఈ ఎన్నికల్లో ప్రజల్లోకి వెళదామని తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. పిల్లర్లు కుంగాయి కాబట్టే మేడిగడ్డ బ్యారేజీ జాయింట్‌లో గ్యాప్ పెరిగిందన్నారు. ఒక మీటరు కుంగిందని అధికారులే చెబుతున్నారని.. తప్పించుకోవ డానికే కేటీఆర్ ఏవేవో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తాము తప్పు చెబుతున్నామంటే.. అఖిలపక్షాన్ని తీసుకెళదామని.. ప్రాజెక్టు కుంగిందో లేదో వాళ్లే చెబుతారని అన్నారు. బీఆర్ఎస్ నేతలవి లాజిక్ లేని వాదనలని విమర్శించారు. సంక్షేమాన్ని తీసుకొచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. పెన్షన్లు, పక్కా ఇళ్లు లాంటి పథకాలు తీసుకొచ్చింది కాంగ్రెస్ అన్నారు. కేసీఆర్ తాను చేసింది చెప్పుకోలేక కాంగ్రెస్‌పై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

కేసీఆర్ వాదనల్లో డొల్లతనం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్ ఎప్పుడూ మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడలేదన్నారు. మైనారిటీలను అన్ని రకాలుగా సంక్షేమంలో భాగస్వాములను చేస్తామని చెప్పుకొచ్చారు. జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. పేదలకు విద్యను చేరువ చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ ఏర్పాటు చేసిన స్కూళ్లలో 6,540 సింగిల్ టీచర్ స్కూళ్లను కేసీఆర్ హయాంలో మూసేశారన్నారు. రైతులకు ఎకరానికి ఏటా 10 వేలు ఇస్తామని 2014లోనే కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిందని.. దాన్నే కాపీ కొట్టి కేసీఆర్ రైతు బంధు పేరుతో ఇస్తున్నారని అన్నారు. తన లోపాలను కప్పిపుచ్చుకునేందుకే పక్క రాష్ట్రాల అంశాన్ని తెరపైకి తెస్తున్నారన్నారు. కాంగ్రెస్ దశాబ్ద పాలన - బీఆర్ఎస్ దశాబ్ద పాలనపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. "మా పార్టీ నుంచి నేను, సీఎల్పీ భట్టి వస్తాం... మిగతా పార్టీల నుంచి ఇద్దరు చొప్పున రండి. చర్చ పెడితే పాలకు పాలు, నీళ్లకు నీళ్లు బయట పడతాయి. ఓటుకు వెల కట్టే సంస్కృతి తెచ్చిందే కేసీఆర్. హైదరాబాద్‌లో ఐటీకి పునాది వేసింది కాంగ్రెస్. హైదరాబాద్‌ను పెట్టుబడి నగరంగా తీర్చిదిద్దుతాం. గంగా నదిలా మూసీని ప్రక్షాళన చేస్తాం. మూసీ రివర్ ఫ్రంట్‌ను అద్భుతంగా అభివృద్ధి చేసే ప్రణాళిక మా దగ్గర ఉంది. అర్బన్, రూరల్ హైదరాబాద్‌కు కనెక్టివిటీ ఇవ్వనున్నాం. రాచకొండ గుట్టలను తెలంగాణ ఊటీలా అభివృద్ధి చేస్తాం.

హైదరాబాద్‌ను ప్రపంచానికే తలమానికంగా మారుస్తాం" అని టీపీసీసీ చీఫ్ వెల్లడించారు. కమ్యూనిస్టులతో పొత్తుల అంశం ఇంకా ముగియలేదని రేవంత్ అన్నారు. పొత్తు అంశంపై తమ సమన్వయ కమిటీ చర్చలు జరుపుతోందన్నారు. ధరణి పోర్టల్ పేరుతో ప్రభుత్వమే పెద్ద దళారీగా మారిందని ఆరోపించారు. ధరణిలో అత్యంత పెద్ద దళారులు కేసీఆర్ కుటుంబసభ్యులే అని.. తాము ధరణిని రద్దు చేస్తామంటే కేసీఆర్‌కు ఎందుకంత దుఃఖం అంటూ రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు.

## మధు యాష్కీగౌడ్‌ని భారీ మెజార్టీతో

# గెలిపిద్దాం

(మొదటి పేజీ తరువాయి..)

ఇన్ని రోజులు తనతో కలిసి పని చేసిన నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో పార్టీ అభ్యర్థి మధు యాష్కీ గౌడ్ ని గెలిపించడానికి శాయశక్తుల కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ.. ఇన్ని రోజులు పార్టీని కంటికి రెప్పలా పలువురు నాయకులు, కార్యకర్తలు కాపాడుకున్నారని, రానున్న ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా గెలిస్తే అటువంటి వారందరి చేతుల్లో అధికారం ఉంటుందని అన్నారు. టికెట్ రానంత మాత్రాన ఎవరిదీ తక్కువ స్థాయి కాదని పేర్కొన్నారు. టికెట్ ఆశించిన నేతలను తాను ఏనాడూ విమర్శించలేదని, అందరూ తన సోదరులని, తామంతా కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులమని అన్నారు. కలిసికట్టుగా పార్టీకి ద్రోహం చేసిన సుధీర్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడకొడదామని పిలుపునిచ్చారు. కార్యకర్తలను నాయకులను భయభ్రాంతులకు గురిచేసిన సుధీర్ రెడ్డికి తగిన బుద్ధి చెబుదామని అన్నారు. ఈ సందర్భంగా ఎవరి బెదిరింపులకు భయపడద్దని, అండగా తానుంటానని, విద్యార్థి దశనుండే ఇలాంటివి ఎన్నో చూసానని కార్యకర్తలకు మధు యాష్కీ గౌడ్ భరోసా ఇచ్చారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో అసంతృప్త నేతలందరూ ఒకే తాటి మీదికి రావడంతో కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు

# నామినేషన్లు షురూ..

(మొదటి పేజీ తరువాయి..)

సీఈవో.. అందులో 13 బీఆర్ఎస్, 16 కాంగ్రెస్, 5 బీజేపీ, 3 బీఎస్పీ సంబంధిత కేసులు ఉన్నట్లు చెప్పారు. సీవిజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 2,487 ఫిర్యాదులు వచ్చాయన్న ఆయన.. ప్రగతిభవన్?కు సంబంధించి వచ్చిన ఫిర్యాదుల విషయమై ఈసీకి నివేదిక పంపినట్లు వివరించారు. శుక్రవారం వచ్చిన నోటిఫికేషన్?తో నామినేషన్లు ప్రారంభం అయ్యాయని, ఆదివారం మినహా మిగతా రోజుల్లో నామినేషన్లు స్వీకరిస్తారని సీఈవో పేర్కొన్నారు. ఒక్కో అభ్యర్థి గరిష్ఠంగా 4 సెట్ల నామినేషన్ దాఖలు చేయవచ్చని అయితే డిపాజిట్ మాత్రం ఒక్కదానికే చెల్లించాలని తెలిపారు. అభ్యర్థులు అఫిడవిట్?లో అన్ని కాలమ్స్ తప్పనిసరిగా నింపాలని సీఈవో స్పష్టం చేశారు. ఈ నెల 30వ తేదీన 13 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటల వరకు, మిగతా చోట్ల 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. నవంబర్ రెండో తేదీ వరకు రాష్టంలో 3 కోట్ల 21 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారని.. అక్టోబర్ 31 వరకు వచ్చిన ఓటుహక్కు దరఖాస్తులను 10వ తేదీ వరకు పూర్తి చేస్తామని చెప్పారు. 'నోటిఫికేషన్ జారీతో నామినేషన్ల దాఖలు ప్రారంభమైంది. ఆదివారం మినహా అన్ని రోజుల్లో నామినేషన్ల స్వీకరిస్తాం. ఈనెల 10 తర్వాత ఓటరు స్లిప్పుల పంపిణీ చేపడతాం. ఇప్పటికే 2 వేల పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేస్తున్నాం. ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడతాం. 18 వేల వీల్‌చైర్లు ఏర్పాటు చేస్తాం. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటోంది. ఈసారి పట్టణ ప్రాంతాల్లోనూ ఓటింగ్ శాతం పెంచేందుకు చర్యలు. రాష్టంలో కొత్తగా 9.10 లక్షల మంది యువత ఓటు నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈనెల 10వ తేదీ తర్వాత ఓటర్ల అనుబంధ జాబితా ప్రకటించి ఆ తర్వాత ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పులు ముందుగానే పంపిణీ చేస్తామని వికాస్?రాజ్ తెలిపారు. 289 కేంద్రాల్లో ఓటర్లు 1500కు పైగా ఉన్నారని.. ఓటర్ల అనుబంధ జాబితా తర్వాత కొన్ని పోలింగ్ కేంద్రాలు పెరుగుతాయని వివరించారు. మొత్తం 205 చెక్ పోస్టులు ఉన్నాయని.. ఇప్పటి వరకు రూ.453 కోట్లకు పైగా సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు సీఈవో తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదుకు ఆధారాలు ఉంటే జిల్లా కమిటీల ద్వారా త్వరగా విడుదల చేయాలని చెప్పామన్న ఆయన.. వీలైనంత వరకు సామాన్యులకు ఇబ్బందులు లేకుండానే మార్గదర్శకాలు ఉన్నాయని వివరించారు. ప్రలోభాలను కట్టడి చేయాలన్నదే ఈసీ ధ్యేయమని.. రెవెన్యూ ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా ఆయా విభాగాలు చర్యలు తీసుకుంటున్నాయని ఎన్నికల ప్రధాన అధికారి తెలిపారు.

# ద్రోహులంతా ఏకమయ్యారు

- కాంగ్రెస్, బీజేపీ ముసుగులో ఒక్కటయ్యారు
- తెలంగాణ వ్యతిరేకులతో రేవంత్ రెడ్డి దోస్తానా
- అసలైన తెలంగాణ వ్యతిరేకి.. రేవంత్ రెడ్డి కాదా?
- తెలంగాణ గెలవాలంటే ప్రజలు కేసీఆర్ వైపు ఉండాలి
- సంగారెడ్డి కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో హరీశ్‌రావు

నేటి ఫోకస్ న్యూస్, సంగారెడ్డి-నవంబర్3:

తెలంగాణ వ్యతిరేకులతోనే టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దోస్తానా చేస్తున్నారని మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ రాకుండా కుట్రలు చేసిన వారందరూ ఒక్కటయ్యారన్నారు. ఇవాళ సంగారెడ్డిలో నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ వెలువడటంతో పార్టీలన్నీ.. సభలూ, సమావేశాలతో మరింత దూకుడు పెంచాయి. తెలంగాణ వ్యతిరేకులతో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దోస్తానా చేస్తున్నారని రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ రాకుండా కుట్రలు చేసిన వారందరూ ఒక్కటయ్యారన్నారు. అసలైన తెలంగాణ వ్యతిరేకి.. రేవంత్ రెడ్డి కాదా.. అని ప్రశ్నలు సంధించారు. సంగారెడ్డిలో నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ గెలవాలంటే ప్రజలు కేసీఆర్ వైపు ఉండాలి.. తెలంగాణ ఓడాలంటే రేవంత్ రెడ్డి అండ్ గ్యాంగ్ వైపు నిలవాలని హరీశ్?రావు అన్నారు. రేవంత్ ఎలాంటి వాడో గురువారం గాంధీ భవన్‌లో చూశామన్నారు. ఓటుకు నోటు కేసులో జైలుకు వెళ్లి వచ్చింది ఎవరో చూశామని.. ఉస్మానియా విద్యార్థులపై అనుచిత వ్యాఖ్యలు చేసిందెవరని.. క్రిమినల్ ఎవరో.. ఆ మైండ్ సెట్ ఎవరిదో అందరికీ తెలుసని హరీశ్?రావు ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటేసి కర్ణాటక ప్రజలు ఏవిధంగా మోసపోయారో.. ఇటీవల ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ మాటల్లోనే స్పష్టమైందన్నారు. తెలంగాణ రావటం ఇష్టంలేని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్?తో బీజేపీ వాళ్లు చేతులు కలుపుతున్నారు. వంద కోట్ల మంది ఒప్పుకుంటేనే తెలంగాణ అని పలికిన.. తెలంగాణ రావడం నేను బతికుండగా కానే కాదన్న రాజశేఖర్ రెడ్డి, తెలంగాణను వ్యతిరేకించిన వైఎస్ షర్మిళ ఇవాళ కాంగ్రెస్?కు సపోర్ట్ చేస్తున్నారు. లోపలకెళ్లి చంద్రబాబు నాయుడుకి మద్దతుగా ఉంటారట. ఓట్లు చీలకూడదని తెలంగాణలో పోటీ చేయనంటారు. వీటన్నింటిని చూస్తుంటే తెలంగాణ ద్రోహులంతా ఒక్కటవవుతున్నారని అర్థమౌతోంది. మన రాష్ట్రాన్ని ఆగం చేయటానికి ద్రోహులంతా కాంగ్రెస్, బీజేపీ ముసుగులో వస్తున్నారు. మనమంతా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. నేడు తెలంగాణ.. అభివృద్ధిలో దేశానికే దిక్సూచిగా మారుతుందని కొనియాడిన హరీశ్ రావు.. ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో రిస్క్ తీసుకోవడం ఎందుకని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేందుకు బీజేపీ కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రంలో కుట్రలు చేస్తున్నాయని మంత్రి పలికారు. ఈసారి బీజేపీ డకౌట్.. కాంగ్రెస్ రనౌట్.. కేసీఆర్ సెంచరీ ఖాయమని హరీశ్?రావు పలికారు. సంగారెడ్డి అభివృద్ధి బాధ్యత.. జిల్లాలో పదివేల మందికి ఇంటిస్థలాల ఇచ్చే బాధ్యత తనదని మంత్రి హరీశ్?రావు హామీ ఇచ్చారు. తెలంగాణ వద్దన్న వ్యక్తి సంగారెడ్డిలో పోటీ చేస్తున్నారని.. కాంగ్రెస్ అభ్యర్థి జగ్గారెడ్డిని ) ఉద్దేశించి మంత్రి విమర్శలు గుప్పించారు. 50 వేల ఓట్ల మెజారిటీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. సంగారెడ్డిలో ఏం చేశారని జగ్గారెడ్డికి ఓటు వేయాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ గెలిస్తే కుర్చీల కొట్లాట తప్ప మరేమీ ఉండదని వ్యంగ్యంగా మాట్లాడారు. గుండెల్లో నుంచి పనిచేసే నాయకుడు మనకు కావాలన్నారు. 24 రోజులు కష్టపడి పని చేస్తే ఐదేళ్లు మీకు సేవచేసుకుంటామని మంత్రి ప్రసంగించారు. కార్యకర్తలను చూస్తుంటే సంగారెడ్డిలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని హర్షం వ్యక్తం చేశారు.




## కామారెడ్డిలో పౌల్ట్రీ రైతులు 100 నామినేషన్లు!

(నేటి ఫోకస్ న్యూస్-కామారెడ్డి, నవంబర్ 3)

కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌పై పోటీకి 100 నామినేషన్లు వేస్తామ ని పౌల్ట్రీ రైతులు వెల్లడించారు. జిల్లా కేంద్రంలో పౌల్ట్రీ రైతుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఆత్మీయ సమ్మేళనంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఓన్ ఫార్మర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్య క్షుడు వెంకట్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రావు, ఇంటిగ్రేటెడ్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మరోపక్క ఇప్పటికే కాయితీ లంబాడీలు 1,016 నామినేషన్లు వేస్తామని ప్రకటించారు.

# దొరల పాలన కన్నా తెల్లదొరల పాలన బాగున్నది

అమ్రాబాద్ (నేటి ఫోకస్‌న్యూస్) నవంబర్ 3

ప్రజాధనం అంతా దుర్వినియోగం అయితుంటే ఏం చేస్తున్నావు దొర అని అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామ ఎంపిటిసి దాసరి శ్రీనివాసులు మండల కోఆప్షన్ నెంబర్ అబ్దుల్ రహీం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సంబు వెంకటరమణ శుక్రవారం విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. కాంగ్రెస్ ఏం చేసింది అని ప్రశ్నించే బి ఆర్ఎస్ నాయకులకు నాగార్జునసాగర్ శ్రీశైలం ప్రాజెక్ట్ వంటి ఆనకట్టలు కనబడడం లేదా వారి కళ్ళకు శాశ్వతంగా ప్రజల కష్టాలను దూరం చేసే ప్రాజెక్టులు నిర్మించి ప్రజలకు అన్నం కొరత తీసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శంభో వెంకటరమణ అన్నారు. ఈ పది సంవత్సరాలలో టిఆర్ఎస్ పార్టీ వర్గబెట్టింది ఏందో చెప్పాలని వారు ప్రశ్నించారు. విద్యార్థుల శవాల మీద సింహాసనం ఎక్కిన టిఆర్ఎస్ ప్రభుత్వం వారి భవిష్యత్తును మర్చిపోయి



ఉద్యోగాలు భర్తీ చేయక బర్రెలు గొర్రెలు అని చెప్పుకుంటూ పేపర్ లీకేజీలు చేసుకుంటూ ఉద్యోగాలను అధోగతికి దిగజార్చిన ఘనత కెసిఆర్కే దక్కిందని వారు విమర్శించారు. అన్నీ నిత్యవసర వస్తువులపై రకరకాల టాక్సు వేసి ప్రత్యేక ప్రజలను బిచ్చగాళ్లను చేసి పెన్షన్ ఎప్పుడు వస్తుందిరా దేవుడా అనేటట్లు తయారుచేసిందని ప్రభుత్వం ఉద్యోగాలు పిల్లలకిస్తే ప్రభుత్వం ఇచ్చే పింఛన్ కన్నా పిల్లలు అభివృద్ధి తల్లిదండ్రులకు ముఖ్యమని ఆలోచిస్తారని వారన్నారు ఫామ్ హౌస్ కు నీళ్లు వచ్చేందుకు ప్రాజెక్టు నిర్మించి అవి పర్యట వాచిపోతుంటే ప్రజాధనం ఎంత దుర్వినియోగం చేస్తున్నారు పర్యవేక్షణ ఎంత నీచంగా ఉందో ప్రజలు అర్థం చేసుకుంటున్నారని వారన్నారు. ప్రజలు కేసీఆర్ మాటలు నమ్మరని వచ్చే ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వానికి బియ్యం నూగులు వదులుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంత్ రెడ్డి రెహమాన్, రమణ, కొండపల్లి వెంకటయ్య ,రాజు ,కాంగ్రెస్ ని సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట మేయర్ పారిజాత నరసింహా రెడ్డి ఇంట్లో ముగిసిన ఐటీ సోదాలు

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్3)



బడంగ్‌పేట మేయర్ పారిజాత నరసింహా రెడ్డి ఇంట్లో ఐటీ సోదాలు ముగిశాయి. నగదు, పలు కీలక పత్రాలను అధికారులు తీసుకెళ్లారు. పారిజాతతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇండ్లపై ఐటీ అధికారులు గురువారం ఉదయం నుంచి తనిఖీలు చేస్తున్న విషయం తెలిసిందే. కాగా, పారిజాత ఇంటి నుంచి అధికారులు అర్ధరాత్రి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా రూ.8 లక్షల నగదు, కొన్ని పత్రాలు తీసుకెళ్లినట్లు తెలుస్తున్నది. అదేవిధంగా ఈ నెల 6న ఐటీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలంటూ నోటీసులు జారీచేశారు. వ్యాపార లావాదేవీలకు పన్ను ఎగవేత జరిగినట్లు ఐటీ అధికారులు అనుమానిస్తున్నారు. ఆమె మహేశ్వరం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేయాలనుకున్న విషయం తెలిసిందే. కాగా, హహేశ్వంరం కాంగ్రెస్ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి నివాసంతోపాటు, రియల్ ఎస్టేట్ ఆఫీసుల్లో సోదాలు నిర్వహించారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీప బంధువు, రియల్టర్ గిరిధర్ రెడ్డి ఇండ్లపై కూడా దాడులు జరిగాయి. ఇక కేఎల్ఆర్ ఇంట్లో ఐటీ అధికారులు మరోసారి సోదాలు నిర్వహిస్తున్నారు.



## కల్లు కంపౌండ్లపై నార్కోటిక్ బ్యూరో దాడులు

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్, నవంబర్3)

హైదరాబాద్ వ్యాప్తంగా కల్లు కంపౌండ్లపై నార్కోటిక్ బ్యూరో దాడులు నిర్వహిస్తోంది. 69 కల్లు కంపౌండ్లను నార్కోటిక్ బ్యూరో సీజ్ చేసింది. కృత్రిమ కల్లును తయారు చేసి విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో అధికారులు ఈ దాడులు నిర్వహించారు. అల్ఫ్రాజోలం, నిమ్మ ఉప్పు, మినప్పిండితో కృత్రిమ కల్లు తయారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పోలీసులు, నార్కోటిక్ బ్యూరో సంయుక్తంగా సోదాలు నిర్వహించారు. కల్లు కంపౌండ్లలో సేకరించిన శాంపిల్స్‌ను అధికారులు ల్యాబ్‌కు పంపించారు. కృత్రిమ కల్లుపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావటంతో సోదాలు జరిపారు.

# అభివృద్ధికే పట్టం కట్టండి : తలసాని శ్రీనివాస్‌యాదవ్

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్3)

అభివృద్ధికి మారుపేరుగా ఉన్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కే ప్రజలు మరో అవకాశం ఇవ్వాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. శుక్రవారం మధ్యాహ్నం మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడిన మంత్రి.. తెలంగాణ రాష్ట్రంలో, హైదరాబాద్ నగరంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి గురించి వెల్లడించారు. హైదరాబాద్ అభివృద్ధి కళ్ల ముందే కనిపిస్తున్నదని చెప్పారు. హైదరాబాద్ నగర అభివృద్ధిలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పాత్ర ఎంతో ఉన్నదని మంత్రి తలసాని తెలిపారు. జనం ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి వచ్చి హైదరాబాద్‌లో హాయిగా బతుకుతున్నరని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర సర్కారు చిన్న చూపు చూస్తున్నదని ఆరోపించారు. అయినా తొమ్మిదేళ్లుగా రాష్ట్రంలో అద్భుత కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. దేశంలో 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి తలసాని చెప్పారు. మరే రాష్ట్రంలోనూ 24 గంటల కరెంటు లేదని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో రైతు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొంటున్నదని మంత్రి చెప్పారు. ఆడపిల్ల పెళ్లికి అండగా నిలుస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని మంత్ర పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి బీఆర్ఎస్ సర్కారు అనేక పథకాలను తీసుకొచ్చిందని మంత్రి తెలిపారు. ఐటీ రంగంలో కూడా రాష్ట్రం ఎంతో అభివృద్ధి



సాధించిందని చెప్పారు. కరోనా కాలంలో వలస కార్మికులను తమ ప్రభుత్వం ఆదుకున్నదని మంత్రి తలసాని గుర్తు చేశారు.

## అమెరికాలో ఖమ్మం విద్యార్థికి కత్తిపోట్లు

పరిస్థితి విషమం.. ఇంకా కోమాలోనే

(నేటి ఫోకస్ న్యూస్-వాషింగ్టన్,నవంబర్3)

అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలో కత్తిపోట్లకు గురైన ఖమ్మం జిల్లా విద్యార్థి వరుణ్ రాజ్ ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉంది. లూథరన్ దవాఖానలో చికిత్స పొందుతున్న ఆయన ఇంకా కోమాలోనే ఉన్నాడు. లైఫ్‌సపోర్టుపై ఉంచి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కాగా, ఈ ఘటనపై అమెరికా ఆందోళన వ్యక్తంచేసింది. ఈ క్రూరమైన దాడి తమను తీవ్రంగా కలచివేసిందని, అతడు త్వరగా కోలుకోవాలని యూఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి ఆకాంక్షించారు. ఈ కేసుపై ఏవైనా సందేహాలుంటే స్థానిక చట్టాలను కూడా పక్కనపెడుతామన్నారు. దాడి అనంతరం నిందితుడిని అరెస్టు చేశామని, అతనిపై హత్యాయత్నం కేసు నమోదుచేశామని వెల్లడించారు. దర్యాప్తు కొనసాగుతున్నదని, దాడికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉందన్నారు. ఖమ్మం జిల్లా మామిళ్లగూడెంకు చెందిన 24 ఏండ్ల పుచ్చా వరుణ్ రాజ్ అమెరికాలోని ఇండియానా రాష్ట్రంలో ఎంఎస్ చదువుతున్నాడు. రోజూలాగే అక్టోబర్ 31న జిమ్‌కు వెళ్లిన వరుణ్.. తిరిగి ఇంటికి వెళుతుండగా ఓ దుండగుడు కత్తితో పొడిచాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. అయితే తీవ్రమైన నరాల బలహీనత ఏర్పడి ఎడమవైపు పాక్షిక వైకల్యం బారినపడే అవకాశం ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# ముదిరాజ్‌ల నుంచి ఈటల ఎవరనీ ఎదగనివ్వలే

- కాసాని జ్ఞానేశ్వర్‌కు అవకాశాలు మెండుగా ఉంటాయి
- ఏదో తమాషాకు అభ్యర్థులను బరిలో దింపే పార్టీ మాది కాదు : సిఎం కెసిఆర్

(నేటి ఫోకస్ న్యూస్-హైదరాబాద్,నవంబర్3)

ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి ఈటల రాజేందర్ ఎవ్వరిని ఎదగనివ్వలేదు అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. బండా ప్రకాశ్ ముదిరాజ్ లాంటి వాళ్లను పార్టీలోకి తీసుకొచ్చి పదవులు ఇచ్చామని, కాసాని జ్ఞానేశ్వర్‌కు అవకాశాలు ఉంటాయని కేసీఆర్ పేర్కొన్నారు. కాసాని జ్ఞానేశ్వర్‌ను సీఎం కేసీఆర్ పార్టీలోకి ఆహ్వానించి, గులాబీ కండువా కప్పారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బండా ప్రకాశ్‌ను ఎంపీ చేసుకున్నాం. ఆ తర్వాత ఎమ్మె ల్సీ చేసుకున్నాం. ఇప్పుడు మండలి వైస్ చైర్మన్‌గా నియమిం చుకున్నాం. మీకు రాజకీయాలు తెలుసు.. మనకున్నవి మొత్తం 119 సీట్లు.. అందులో ఏడు మనవి కావు. మనకున్నది కేవలం 112 సీట్లు. ఆ సీట్లలో పెట్టిన వ్యక్తి పక్కా గెలవాలి. ఏదో తమాషాకు అభ్యర్థిని బరిలో దింపి, ఆ సీటును కోల్పోయి, పార్టీకి నష్టం చేకూర్చేవడం రాజకీయం కాదు. ఎన్నికల తర్వాత హైదరాబాద్‌లో అందరం



కలిసి కూర్చుందాం. ఎన్టీ రామారావు పీరియడ్‌లో లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేసి సాధించాం. దాంతో కొంత మంది రాజకీయ నాయకులు ఎదిగారు. రాజకీయంగా రాబోయే రోజుల్లో చాలా పదవులు ఉంటాయి. చాలా అవకాశాలు ఉంటాయి. ముదిరాజ్ సామాజిక వర్గం పెద్దది కాబట్టి ఆ వర్గం నుంచి మనం నాయకులను తయారు చేసుకోవాలి. జిల్లాకు ఒకరిద్దరిని తయారు చేసుకుంటే పార్లమెంట్‌కు పెట్టుకోవచ్చు.. అసెంబ్లీకి పెట్టుకోవచ్చు. ఎమ్మెల్సీలు కూడా కావొచ్చు.. అలా చాలా అవకాశాలు ఉంటాయి. రాజేందర్ అటు పోయినా.. పెద్ద మనిషి కాసాని జ్ఞానేశ్వర్ పార్టీలో చేరడం మంచి పరిణామం అని సీఎం కేసీఆర్ అన్నారు.



## అభివృద్ధి అంటేనే కేరాఫ్ బీఆర్ఎస్

- బాసర ఆలయం అభివృద్ధికి రూ. 50 కోట్లు మంజూరు చేశాం

(నేటి ఫోకస్ న్యూస్-ముథోల్,నవంబర్3)

అభివృద్ధికి కేరాఫ్‌గా బిఆర్ఎస్ పార్టీ నిలిచిందని మళ్లీ అధికారంలోకి రాగానే మరింత అభివృద్ధి సాధిస్తామని బాసర సరస్వతి దేవి కొలువైన ఈ పుణ్యభూమికి శిరస్సు వంచి నమసరిస్తున్నాను అని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ముథోల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పార్టీ అభ్యర్థి విఠల్ రెడ్డికి మద్దతుగా కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో గతంలో ఎప్పుడూ కూడా గోదావరి పుష్కరాలు జరగలేదు అని కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన తర్వాత, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బ్రహ్మాండంగా పుష్కరాలు జరుపుకుంటున్నాం. ఆ విషయం మీ అందరికీ తెలుసు. బాసర ఆలయం అభివృద్ధికి రూ. 50 కోట్లు మంజూరు చేశాం. ఆ పనులు జరుగుతున్నాయి. ఇంకా అవసరమతై మరిన్ని నిధులు మంజూరు చేస్తాను అని కేసీఆర్ హామీ ఇచ్చారు. బీడీ కార్మికులు ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉన్నారని కేసీఆర్ గుర్తు చేశారు. దేశంలో 19 రాష్ట్రాల్లో బీడీ కార్మికులు ఉన్నారు. ఆ రాష్ట్రాల్లో పెన్షన్ లేదు. మన దగ్గరనే బీడీ కార్మికులకు పెన్షన్ ఉంది. పెన్షన్లు పెంచుతాం. కొత్తవారికి కూడా ఇస్తాం. బీడీ కార్మికులకు కాదు.. టేకేదార్లు, ప్యాకింగ్ చేసే వారికి మంజూరు చేశాం. అందరికీ సహాయం జరుగుతుంది. బీఆర్ఎస్ పార్టీ గెలిస్తేనే తెలంగాణ ముందుకు పోతది. దయచేసి బీఆర్ఎస్‌ను గెలిపించి విఠల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

## రైతులకు అవగాహనా సదస్సు


ఉమ్మడి మెదక్ జిల్లా బామిని రఘుపతి (నేటి ఫోకస్‌న్యూస్):

సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలము నల్లం పల్లీ గ్రామంలో యన్ రమేష్ అనె రైతు పొలంలో రైతు సదస్సుఅవగాహన కార్యక్రమం అద్భుతంగా ఎర్పాటు చేయడం జరిగింది ఈకార్యక్రమంలో శ్రీరామ సీడ్స్ వారి ఏరియా మేనేజర్ రాములు గారు రైతులు విత్తనాన్ని ఏవిధంగా నాటాలి ఎప్పుడు నాటాలి ఎలా నాటాలి ఎక్కువ దిగుబడిని ఏవిధంగా పొందాలి అనేక విషయాలను క్లుప్తంగా వివరించడం జరిగింది ఈకార్యక్రానికి సంగమేశ్వర సీడ్స్ అండ్ పెస్టిసైడ్ ప్రొప్రేటర్ యన్ రాజు శ్రీరామ సీడ్స్ ఏరియా మేనేజర్ అఫిసర్ రాము మరియు రైతులు అనీల్ కుమార్ రాజు నాగు మరియూ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## నిరంకుశ పాలనను అంతమొందించాలి : తుమ్మల నాగేశ్వరరావు

(నేటి ఫోకస్ న్యూస్-ఖమ్మం,నవంబర్3)



ఈ నెల 30న జరిగే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ తరపున నామినేషన్ దాఖలు చేశానని, సోనియా, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే ఆశీస్సులతో ఖమ్మం అభ్యర్థిగా నామినేషన్ వేశానని తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానిం చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆధునిక ఖమ్మం రూపశి ల్పిగా ఖమ్మం ప్రజానీకం ఆకాంక్షల కోసం పనిచేస్తానని అన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించాలని సోనియా గాంధీ రుణం తీర్చుకుకుందామని పిలుపిచ్చారు. ఆరు గ్యారంటీ పథకాలు అమలు తెలంగాణకు మంచి భవిష్యత్ అని, నిరంకుశ అవినీతి, అప్రజాస్వామికపాలనకు వ్యతిరేకంగా ఖమ్మం తో పాటు యావత్ తెలంగాణ ప్రజానీకం చారిత్రక తీర్పు ఇవ్వాలని తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## బీఆర్ఎస్‌ను గద్దెదించాలి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్) నవంబర్ 03:

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీఆర్ఎస్ ను గద్దె దించాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లేగా రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మండలంలోని గుర్తూరు, అమ్మాపురం, ఖానాపురం గ్రామాల్లో పాలకుర్తి బీజేపీ అభ్యర్థి లేగా రామ్మోహన్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ బీజేపీ అధికారంలోకి వచ్చాక బీసి ని ముఖ్యమంత్రి చేస్తామని హామీ ఇచ్చిన తరువాత బీజేపీ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయిందని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి మాత్రమే స్థానికుడు అని, బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు స్థానికులు కారని, పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు చాలా చైతన్యవంతులని ఈసారి ఖచ్చితంగా స్థానికులకే పట్టం కట్టడానికి సిద్ధపడి ఉన్నారని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి చేసిన అభివృద్ధి శూన్యమని, బీజేపీ అభ్యర్థిని ఆశీర్వదిస్తే ప్రదాని నరేంద్ర మోడీ సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పాలకుర్తి లో కమలం జెండా ఎగురవేసే వరకు బిజెపి శ్రేణులు కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీ నర్ పూసాల శ్రీమాన్, అర్బన్ అధ్యక్షుడు, పల్లె కుమార్, రూరల్ అధ్యక్షుడు బొచ్చు సురేష్, కౌన్సిలర్ కొలుపుల శంకర్, స్థానిక నాయ కులు పాల్గొన్నారు.





# మాస్ కాంబో.. ఓటీటీని ఊపేస్తోంది..

## డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లోనూ స్ట్రీమింగ్ అవుతున్న స్కంద

మాస్ సినిమాల మేకింగ్‌లో మేటి బోయపాటి. ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కాంబినేషన్‌లో తెరకెక్కిన మాస్ మసాలా చిత్రం 'స్కంద'. థియేటర్స్‌లో సందడి చేసిన ఈ చిత్రం ఈ నెల 2 నుంచి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లోనూ స్ట్రీమింగ్ అవుతోంది. కమర్షియల్ సినిమాకి కావాల్సిన అన్ని అంశాలు, ఒక సినిమా నుంచి సగటు ప్రేక్షకులు ఆశించే అన్ని రసాలు, ఎమోషన్స్ అందిస్తున్న స్కంద' సినిమా ఫ్యామిలీ ప్యాక్. పొలిటికల్ డ్రామాగా అలరిస్తోంది. అర్థవంతమైన ఎమోషనల్ సీన్సతో ఫ్యామిలీ ఆడియన్సని, యాక్షన చిత్రాలను ఇష్టపడే ప్రేక్షకుల్ని సమంగా మెప్పించింది 'స్కంద'. రెండు భిన్నమైన పాత్రల్లో ఎంటర్‌టైన చేసిన రామ్ ఈ సినిమాకు ఓ ఆకర్షణ అయితే దర్శకుడు రాసుకున్న పదునైన కథ, కథనం సినిమాను మరోస్థాయికి తీసుకెళ్లాయి. టాలీవుడ్‌లో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్‌గా ఉన్న ఈ చిత్రంలో కథానాయికగా నటించగా సాయి మంజ్రేకర్, ప్రిన్స్, గౌతమి, ఇంద్రజ, రాజా, శ్రీకాంత్, శరత్ లోహితాశ్వ, పృథ్వీరాజ్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించారు. తమన మరోసారి తనదైన శైలి సంగీతంతో అలరించారు.

# 4 పదుల వయసులోనూ తరగని అందం





**నాలుగు పదుల** వయసులోనూ తరగని అందం త్రిషది. ప్రస్తుతం కోలీవుడ్‌ల మంచి రైజింగ్‌లో ఉన్న నటి ఎవరంటే త్రిష పేరే చెబుతారు. దాదాపు 25 ఏళ్లగా దక్షిణాదిన కథానాయికగా కొనసాగుతుంది. విజయవంతమైన చిత్రాలు తన ఖాతాలో వేసుకుంది. తాజాగా విజయ్‌తో 'లియో' (శ్రీవనీ) చిత్రంలో సందడి చేసింది. విడుదలై రెండు వారాలు గడుస్తున్నా.. మంచి వసూళ్లు రాబడుతోంది. తాజాగా చెన్నైలో జరిగిన లియో చిత్ర విజయోత్సవ వేడుకలో త్రిష మాట్లాడారు. దర్శకుడు ఈ కథను రెండున్నర గంటలపాటు నెరేట్ చేసిన తీరు తనను ఆశ్చర్యానికి గుర్తు చేసిందని అన్నారు. త్రిష మాట్లాడుతూ "లోకేశ్ కనకరాజ్ నన్ను కలిసినప్పుడు ఏం చెప్పారో అదే తెరపై ఆవిష్కరించారు. విజయ్ సరసన నటించడం మరిచిపోలేని అనుభవం. స్కూల్లో ఫ్రెండ్స్ కొన్నేళ్ల తర్వాత కలి?స్త ఎలా ఉంటుందో అలాంటి అనుభూతి నాకు కలిగింది. నా కెరీర్‌లో ఎక్కువ చిత్రాలు చేసింది విజయ్‌తోనే. విజయ్ నెమ్మదితనం, సింప్లిసిటీ ఆయన విజయానికి కారణం. నా స్నేహితులు విజయ్ మళ్లీ ఎప్పుడు సినిమా చేస్తావని కలిసిన ప్రతిసారీ అడుగుతారు. లియోతో అది ఇన్నాళ్లకు జరిగింది. 15 ఏళ్ల తర్వాత కూడా మా కింబినేషన సక్సెస్‌ఫుల్‌గా వర్కవుట్ అయింది. హీరోయిన్స్‌కి పతనాలు ఎక్కువగా ఉంటాయి. అయినప్పటికీ అన్నివేళలా సంతోషంగా ఉండాలి. అలా ఉండటం వల్లే నా స్థానాన్ని నిలబెట్టుకుని ఈ స్థాయిలో ఉన్నాను" అని అన్నారు.

# ఆ విషయం మా అన్నయ్యనే అడగండి: కార్తి

**కార్తి హీరోగా నటించిన** 25వ చిత్రం 'జపాన్'. రాజు మురుగన్ దర్శకత్వం వహించిన ఈ థ్రిల్లర్‌ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మించారు. అను ఇమ్మాన్యుయేల్ కథానాయిక. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేస్తోంది. దీపావళి కానుకగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా కార్తి విలేకర్లతో మాట్లాడారు. 'జపాన్' ట్రూ స్టోరీ కాదు. కానీ వాస్తవ సంఘటనల స్ఫూర్తి కనిపిస్తుంది. దర్శకుడు రిపోర్ట్ నుంచి డైరెక్టర్ అయ్యారు. ఆయన చూసిన అనుభవాలు ఈ చిత్రంలో ఉన్నాయి. ఆయన దర్శకత్వం వహించిన 'జోకర్' సినిమాకి నేషనల్ అవార్డ్ వచ్చింది. కొత్త అనుభూతిని కలిగించేలా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఈ సినిమా స్క్రిప్ట్ చదువుతున్నప్పుడే ఇదే అవుట్ అఫ్ ది బాక్స్ మూవీ అనిపించింది. మాస్, ఫన్ అన్నీ ఎలిమెంట్స్ వున్న యూనివర్సల్ ఎంటర్టైనర్‌ఇది. ఇందులో ప్రతి సన్నివేశం చాలా కొత్తగా ఒరిజినల్‌గా వుంటుంది. సినిమా చూస్తే ఈ టైటిల్ ఎందుకు పెట్టామో తెలుస్తుంది. ఈ చిత్రలో మంచి సెటైర్ వుంది. డార్క్ కామెడీ బాగా పండింది. ఊపిరి సినిమాకి తమిళ వెర్షన్ డైలాగులు రాసింది ఆయనే. అప్పుడే ఆయన హ్యూమర్ చూసి షాక్ అయ్యాను. ఇందులో ఆ హ్యూమర్ ప్రేక్షకులకు సర్ ప్రైజ్ ఇస్తుంది. చాలా రోజుల తర్వాత మాస్‌తోపాటు హ్యూమర్ సెటైర్ వున్న డిఫరెంట్ రోల్ చేశా. నేటి సమాజాన్ని రిఫ్లెక్ట్ చేసే కథ ఇది. యూనివర్సల్ ఆడియన్స్‌కి ప్రజెంట్ చేయడానికే చాలా ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులతో పని చేశాం. ఎస్ రవివర్మన్ అద్భుతమైన విజువల్ ట్రీట్మెంట్ ఇచ్చారు. అలాగే జీవీ ప్రకాష్ మ్యూజిక్‌తో మరో స్థాయికి తీసుకెళ్లారు. జపాన్ చాలా బలమైన కథ. దీనికి సీక్వెల్, ప్రీక్వెల్ ఎదో ఒకటివుండాలని క్లైమాక్స్‌కి ముందే దర్శకుడితో చెప్పాను. జపాన్ పాత్రను మళ్లీ చేయాలని ఉంది.

'సూదుకవ్వం' చిత్ర దర్శకుడితో ఓ సినిమా చేస్తున్నాను. అలాగే 96 దర్శకుడు ప్రేమ్ కుమార్ తో ఓ సినిమా చేస్తున్నాను. ఈ రెండు దేనికవే ప్రత్యేకం. అలాగే ఖైదీ 2, సర్దార్ 2 కూడా వున్నాయి. ప్రస్తుతం ఖైదీ 2 చిత్రం కోసం ఎదురుచూస్తున్నా. చర్చలు జరుగుతున్నాయి. రోలెక్స్ గురించి ప్రేక్షకుల్లో చాలా అంచనాలున్నాయి. దీని గురించి అన్నయ్య (సూర్య), దర్శకుడు లోకేష్ కనకరాజ్‌ని అడగాలి( నవ్వుతూ).

